# గొర్రెల మందను ఢీకొన్న గ్రానైట్ లారీ



లారీ ఢీకొని చనిపోయిన గొర్రెలు, చిత్రంలో రైతు బొల్లం వీరయ్య

**తొర్రూరు రూరల్, అక్టోబర్ 17 (ఆంధ్రప్రభ) :** మండలంలోని మాటేడు గ్రామ శివారులో శుక్రవారం ఉదయం చోటుచేసుకున్న దారుణ రోడ్డు ప్రమాదం గ్రామంలో విషాదాన్ని మిగిల్చింది. రెడ్లవాడ నుండి తొర్రూరు మీదుగా ఖమ్మం వైపుగా వేగంగా వెళ్తున్న ఒకగ్రానైట్ లారీ మేతకు తీసుకెళ్తున్న గొర్రెల మందను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన బొల్లం బొల్లం వీరయ్య చెందిన 16 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా, ఇంకా 2 గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. ప్రమాదం జరిగిన వెంటనే గ్రామస్థులు అక్కడికి చేరుకొని ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారిపై గొర్రెల మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోవడంతో దృశ్యం హృదయ విదారకంగా మారింది. స్థానికులు లారీని అడ్డగట్టి డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు సమాచారం అందుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. లారీని స్వాధీనం చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. బాధిత రైతు బొల్లం వీరయ్య మాట్లాడుతూ ఈగొర్రెలే మా కుటుంబానికి జీవనా ధారం. ఒక్కసారిగా జరిగిన ఈ ప్రమాదంతో పెద్ద నష్టం జరిగింది" అని విచారించారు. ఆయన ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని, ఇలాంటి లారీలు నియంత్ర ణలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ స్థులు మాట్లాడుతూ గ్రానైట్ లారీలు రోజూ రహదారు లపై వేగంగా దూసుకు పోతున్నాయి. లోడింగ్ పరిమితి లేకుండా, డ్రైవర్లు నియంత్రణ లేకుండా నడుపుతు న్నారు. అధికారులు చర్యలు తీసుకోవకపోతే ఇలాంటి ప్రమాదాలు మళ్లీ జరుగుతాయి అని హెచ్చరించారు. రోడ్లపై ట్రాఫిక్ పర్యవేక్షణను పెంచాలని, గ్రానైట్ లారీలు అధిక వేగంతో నడపకుండా కఠిన చర్యలు తీసుకోవా లని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# క్రైం న్యూస్

## బీజేపీ ఆధ్వర్యంలో వీధి దీపాల ఏర్పాటు



**మహాముత్తారం,అక్టోబర్ 17(ఆంధ్రప్రభ)** : మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని కొర్లకుంట గ్రామపంచాయతీ పరిధిలో బిజెపి నాయకుడు ముక్కెర సురేష్. 5వేల రూపాయలతో కొనుగోలు చేసిన 24 వీధి దీపాలను గ్రామంలోని వివిధ వీధుల్లో ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీలో ప్రభుత్వం వీధి దీపాలు ఏర్పాటు చేయక పోవడంతో చీకట్లో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని గ్రహించిన సురేష్ తన సొంత డబ్బులతో కొనుగోలు చేసిన వీధిదీపాలను శుక్రవారం విద్యుత్ స్తంభాలకు అమర్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పూర్ణచందర్ తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ఫ్లెక్సీల ఏర్పాటు

**తాడ్వాయి, అక్టోబర్ 17 (ఆంధ్రప్రభ) :** రోడ్డు భద్రత వారోత్సవల్లో భాగంగా రోడ్డు ప్రమాదల నివారణకు కోసం తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. మండలంలోని కొండపర్తి, జనగాలంచ మూలమలుపులు వద్ద, భారీ వర్షాలకు కోతకు గురైన రోడ్డు వెంట ప్రమాదకారంగా ఉన్న ప్రాంతలలో తన సిబ్బందితో కలిసి రేడియో స్టికర్‌తో ఉన్న ప్రమాద సూచికలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్న పోలీసులు


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 29-10-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942518090 | కొడకండ్ల రజిని |
| 2 | జూబ్లీహిల్స్ | 103942518272 | ఇనుగుర్తి ప్రియాంక |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్


# పల్లగుట్టలో రూ.లక్ష విలువైన మేకల దొంగిలింత



ఈ షెడ్డు నుంచి దొంగిలించిన మేకలు

**చిలుపూర్, అక్టోబర్ 17 (ఆంధ్రప్రభ) :** చిలుపూర్ మండలం పల్లగుట్ట గ్రామానికి చెందిన కుంచాల అంజయ్యకు చెందిన వ్యవసాయ భూమి వద్ద 12 మేకలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడు అంజయ్య తెలిపిన వివరాల ప్రకారం అంజయ్య తన వ్యవ సాయ భూమి వద్ద చిన్న షెడ్ వేసుకుని మేకలను పెంచుకుంటున్నాడు. అందులో 4 మేకపోతులు, 8 మేకలు ఉండగా గురువారం సాయంత్రం షెడ్‌లో ఉంచి ఇంటికి వెళ్లినట్లు తెలిపాడు. శుక్రవారం తెల్లవారు జామున షెడ్ వద్దకు వెళ్లి చూసే సరికి 12 మేకలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. వీటి విలువ 90వేల నుండి లక్ష వరకు ఉంటుందని తెలిపాడు. మేకలను పెంచుకుని జీవనం సాగిస్తున్న తనకు జీవనాధారమని గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించుకుని పోవడంతో ఉపాధి కోల్పోవడమే కాకుండా ఆర్థికంగా నష్టపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. మేకలను దొంగిలించుకు పోయిన గుర్తు తెలియని వ్యక్తులు గుర్తించి తన మేకలను తనకు ఇప్పించాలని ఎస్ఐ నవీన్‌కుమార్‌కు కోరారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు.


WANTED Ex-SERVICEMAN
At MUTHOJIPET
Fee Plaza, NH-365,
Warangal District, Telangana.
Contractor : MD. YUSUF ALI.
Send your Resume to
muthojipettollplaza@gmail.com


# అక్రమంగా తరలిస్తున్న టేకు కలప స్వాధీనం



పట్టుబడిన కలపను స్వాధీనం చేసుకున్న పోలీసులు

**నూగురు వెంకటాపురం అక్టోబర్ 17(ఆంధ్రప్రభ) :** మండల పరిధిలోని ఎదిర పంచాయితీ ఎస్సీ కాలని అటవీ ప్రాంతంలో అక్రమంగా తరలలి స్తున్న టేకు కలప ను అటవీశాఖ అధికారులు స్వాధినం చేసుకున్న సంఘటన శుక్రవారం చోటు చేసు కుంది. అటవీశాఖ అధికారి వంశీకృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎదిర గ్రామ సమీపంలోని ఎస్సీ కాలని సమీపంలోని అటవి ప్రాంతం నుండి అక్రమంగా టేకు కలపను గురువారం రాత్రి తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఎస్సీ కాలని సమీపంలోని అటవి ప్రాంతం నుండి ట్రాక్టర్ సహయంతో 11 టేకు దిమ్మలను తరలిస్తుండగా అటవిశాఖ అధికారులు అడ్డుకున్నారని తెలిపారు. అటవీశాఖ అధికారులను గమ నించిన కలప దొంగలు ట్రాక్టర్ను వదిలి పెట్టి పరారయ్యారని తెలిపారు. ట్రాక్టర్ ను స్వాధినం చేసుకోని వెంకటాపురం అటవిశాఖ కార్యాయలయానికి తరలించారు. పట్టుకున్న టేకు కలప విలువ సూమారు 4 లక్షలు ఉంటుందని తెలిపారు.


**వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్**
VASTU HOUSING FINANCE
యూనిట్ 203 & 204, 2వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్డు, సేవ్రి (వెస్ట్), ముంబాయి 400015, మహారాష్ట్ర.
సిఐఎన్ నెం : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

**స్వాధీనత ప్రకటన**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీచేసి సదరు నోటీసులు స్వీకరించిన తేదీ నుండి 60 రోజుల లోపు సంబంధిత నోటీసులలో పేర్కొనబడిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా కోరడమైనది.రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున దిగువ పేర్కొనబడిన తేదీన సదరు రూల్స్ యొక్క రూల్ 9తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ పేర్కొనబడిన ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనం చేసుకోవడం జరిగింది.
ప్రత్యేకించి రుణగ్రహీత మరియు గ్యారంటారు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదు మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరిపితే దిగువ పేర్కొనబడిన మొత్తం మరియు అపై వడ్డీ, ఖర్చులు మొదలగు వాటి కొరకు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ శాఖ వారి ఛార్జికి లోబడి వుండగలదు.

| క్ర. సం. | రుణగ్రహీత, సహరుణగ్రహీత పేరు మరియు ఎల్ఎఎన్ నెం. | డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం | ఆస్తి వివరణ | స్వాధీనతా తేదీ & రకం |
|---|---|---|---|---|
| 1 | ఇమ్మడి సంజీవ్, ఇమ్మడి కోమల LP0000000202504 | 23-జులై-25 రూ.922040/- 09-జులై-25 నాటికి, | వంగపెల్లి (రెవెన్యూ గ్రామం) కమలాపూర్ (మండలం), హన్మకొండ (జిల్లా) మైనర్ గ్రామ పంచాయతీ వంగపెల్లి పరిధి, సబ్ జిల్లా భీమదేవరపల్లి (2001) మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్, తెలంగాణ పరిధిలో ఉన్న 404.49 చ.అ.ల ప్లింత్ ఏరియా ఆర్‌సిసి గ్రౌండ్‌ఫ్లోర్ భవనంలో విస్తీర్ణం 232.01 చ.గ.లు (లేదా) 193.99 చ.మీ.లు, ఇంటి నెం.5-71/1 (ఇంటి అసెస్‌మెంట్ నెం.893) కలిగిన ఇంటి ఖాళీ స్థలంతో ఇల్లు యావత్తు. ఉత్తరం : జూపాక లింగస్వామి యొక్క ఇల్లు, దక్షిణం : జి.పి సి.సి రోడ్డు, తూర్పు : యలకటి వీరమల్లు యొక్క ఓపెన్‌ప్లాట్ , పడమర : జి.పి సి.సి రోడ్డు | 15-అక్టోబర్-25 న లాంఛనప్రాయ స్వాధీనత చేపట్టబడినది |
| 2 | మోహన్ సుంకరి మంజుల సుంకరి LP0000000097982 | 23-జులై-25 రూ.4245603/- 09-జులై-25 నాటికి, | హనుమాన్ నగర్, హన్మకొండ, వరంగల్ జిల్లా, వరంగల్ సిటీ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న విస్తీర్ణం 130.00 చ.గ.లు, తన కొత్త కార్పొరేషన్ నెం.5-12-19 కలిగి మున్సిపల్ నెం.5/1035/2 (పాత) కలిగిన ఇల్లు మరియు ఖాళీస్థలం పూర్తిగా. ఉత్తరం : 30 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం : ఆర్.జయలక్ష్మి యొక్క ఇల్లు, తూర్పు : ఇతరుల యొక్క ఇల్లు, పడమర : ప్రభుత్వ భూమి. | 15-అక్టోబర్-25 న లాంఛనప్రాయ స్వాధీనత చేపట్టబడినది |
| 3 | అటూరి వెంకటేశ్వర్లు, అటూరి రాధిక LP0000000199487 | 15-ఏప్రిల్-25 రూ.1125171/- 09-ఏప్రిల్-25 నాటికి, | పంతిని గ్రామం, ఐనవోలు మండలం, హన్మకొండ జిల్లా మరియు గ్రామ పంచాయతీ బోర్డు పంతిని పరిధి మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, వరంగల్ (పోర్ట్) పరిధిలో ఉన్న జిపి ఇంటి నెం.4-144 కలిగి ఖాళీస్థల ఆస్తితో ఆర్.సి.సి. ఎసి షీట్ పైకప్పు ఇల్లు యావత్తు. ఖాళీ స్థలం విస్తీర్ణంతో ఇంటి యొక్క మొత్తం విస్తీర్ణం 152.44 చ.గ.లు (లేదా) 127.45 చ.మీ.లు, తెలంగాణ - 506310, ఉత్తరం : అటూరి రాములు యొక్క జిపి ఇంటి నెం.4-146, దక్షిణం : అటూరి రమేష్ యొక్క జిపి ఇంటి నెం.4-143, తూర్పు :ఖమ్మం మెయిన్ రోడ్డు, పడమర :వి.సమ్మయ్య యొక్క ఇల్లు. | 16-అక్టోబర్-25న లాంఛనప్రాయ స్వాధీనత చేపట్టబడినది |

తేది : 18.10.2025
ప్రదేశం : వరంగల్

సం/- అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్